# అయోడిన్ వాడకంతో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం !

## (21 అక్టోబర్ "ప్రపంచ అయోడిన్‌లోప రుగ్మతల నివారణ దినం" సందర్భంగా)

మానవ జీవక్రియ నియంత్రణకు అత్యవసరమైన థైరాయిడ్ గ్రంధి క్రియాశీలత, ఎదుగుదల, అభివృద్ధి, థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిలో శరీరానికి అయోడిన్ పలు రకాలుగా ఉపయోగపడుతుంది. శరీరంలో అయోడిన్ కొరత ఏర్పడితే పలు 'అయోడిన్ లోప రుగ్మతలు (అయోడిన్ డెఫిషియన్సీ డిసీజెస్)'' కలుగుతాయి. అయోడిన్‌తో కూడిన ఆహారపదార్థాలను నిరంతరం సక్రమంగా తీసుకున్నట్లైతే, ఈ రుగ్మతలు నివారించబడుతూ సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందనే అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా 21 అక్టోబర్ రోజున "ప్రపంచ అయోడిన్‌లోప రుగ్మతల నివారణ దినం(వరల్డ్ అయోడిన్ డెఫిషియెన్సీ డిసార్డర్ ప్రివెన్షన్ డే)" పాటించుట జరుగుతోంది. ప్రపంచ అయోడిన్‌లోప రుగ్మతల నివారణ దినం-2023 నినాదంగా "అయోడిన్‌తో ఆరోగ్య పరిరక్షణ : అందరికీ అయోడిన్ లోప నివారణ (నర్చరింగ్ హెల్త్ విత్ అయోడిన్ : డెఫిషియెన్సీ ప్రివెన్షన్ ఫర్ ఆల్) అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది.

### అయోడిన్ లోప నివారణ మార్గాలు:

కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, మిటమిన్లు, ఖనిజ లవణాలు, పీచుపదార్థాలు, నీరు సమపాళ్ళలో ఉన్న సమతుల పోషకాహారం తీసుకున్నట్లయితే పూర్తి ఆరోగ్యం సిద్ధిస్తుంది. సూక్ష్మ పోషకాలైన విటమిన్లు, ఖనిజ లవణాల లోపం వల్ల పలు రోగాలు వస్తాయి. వీటిలో ఒక ముఖ్యమైన ఖనిజ లవణమైన అయోడిన్ వల్ల టి3 (ట్రైఅయొడోథైరోనిన్), టి4 (థైరాక్సిన్) అనబడే థైరాయిడ్ హార్మోన్లు తయారు చేయబడతాయి. అయోడిన్ సహకారంతో థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తి, సక్రమమైన జీవక్రియ, ప్రొటీన్లు, కొవ్వుల జీవక్రియ, ఎముకల అభివృద్ధి, మెదడు ఎదుగుదల జరుగుతాయి.

### అయోడిన్ లోప అనారోగ్యాలు:

శరీరంలో అయోడిన్ లోపం ఫలితంగా గాయిటర్ (థైరాయిడ్ విస్తరణ), న్యూరోమస్కులర్ (నాడీకండర) బలహీనతలు, హైపోథైరాయిడిజమ్, వినికిడి బలహీనత, స్పీచ్ (మాట) బలహీనత, బుద్ధి మాంద్యం (ఇంటలిజెన్స్ స్థాయి తగ్గడం), చూపు మందగించడం, స్పాస్టిసిటీ, క్రెటినిజమ్ లాంటి అయోడీన్ లోప రుగ్మతలు జనిస్తాయి. గర్భిణిలో అయోడిన్‌లోపం వల్ల శిశువు సమగ్రాభివృద్ధి ప్రభావితం అవుతుంది. శరీరంలో అయోడిన్ ఉత్పత్తి కాదు, కాబట్టి అయోడిన్ కలిగిన ఆహారాన్ని తీసుకోవడం మాత్రమే తప్పనిసరియని గమనించాలి. ఒక ఆరోగ్యవంతుడికి రోజుకు సగటున 100 - 150 మైక్రోగ్రామ్‌ల అయోడిన్ అవసరం అవుతుంది. అయోడైజ్డ్ సాల్ట్, సముద్ర ఆహారం, పాలు, పెరుగు, బ్రెడ్, ఆలుగడ్డలు, ఉల్లిగడ్డలు, అరటి పండ్లు, మాంసం, గుడ్లు, తృణధాన్యాలు లాంటి ఆహారంలో అయోడీన్ లభ్యమవుతుంది. నిత్యం అయోడీన్‌తో కూడిన ఉప్పును వాడడం ఉత్తమమైన మార్గమని గుర్తించాలి.

### ప్రపంచ సమస్యగా అయోడిన్ లోపం:

ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వివరాల ప్రకారం ప్రపంచ జనాభాలో 1.5 బిలియన్ల (1/3 వంతు జనాభా) ప్రజలు అయోడీన్ లోపంతో బాధ పడుతున్నారని తేలింది. ఇండియాలో 200 మిలియన్ల మంది (10శాతం జనాభా) అయోడీన్‌లోప రుగ్మతల ప్రమాదంలో ఉన్నారని, 71 మిలియన్లు గాయిటర్ సంబంధ వ్యాధులతో బాధ పడుతున్నారని తేలింది. 1984లో భారత ప్రభుత్వం అయొడైజ్డ్ సాల్ట్ వాడకాన్ని తప్పనిసరి చేస్తూ, 1993లో నాన్-అయొడైజ్డ్ ఉప్పు వాడకాన్ని నిషేధించింది. సామాన్య జనంలో అయోడిన్ లోపంతో వచ్చే ప్రమాదకర రుగ్మతల పట్ల అవగాహన కల్పించేందుకు 'ప్రపంచ అయోడిన్‌లోప రుగ్మతల నివారణ దినాన్ని' పాటించడం ఉద్యమంలా జరగాలి.

వ్యాధి చికిత్స కన్న నివారణే మిన్నయని, అయోడీన్‌లోపం రాకుండా ముందే జాగ్రత్త పడాలని విశ్వ మానవాళికి అవగతం చేయడం మన కనీస బాధ్యత అని సత్వరమే తెలుసుకోవాలి. అయోడిన్ ప్రాముఖ్యతను వివరించడం, అయోడిన్‌లోప రుగ్మతల లక్షణాల అవగాహన, అయోడిన్ సహిత ఆహారాన్ని తీసుకోవడం, అయోడిన్‌లోపానికి సంబంధించిన అనుమానాలను నివృత్తి చేయడం లాంటి అంశాలను ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలి. అయోడిన్‌లోప రుగ్మతలు నివారించదగినవని, అయోడిన్ సూక్ష్మపోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారపదార్థాలను తీసుకుంటూ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, 99497 00037

# శాస్త్రీయ అవగాహనతోనే ఎముకల పటిష్టత - ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా: బంగారి స్వామి




హైదరాబాద్, అక్టోబర్ 20: విద్యావంతుల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు తగిన శాస్త్రీయ అవగాహనను కలిగి ఉంటేనే ప్రజారోగ్యం దేశాభివృద్ధికి దోహదం చేస్తుందని రెనీ ఆసుపత్రి అధినేత ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ లయన్ డా బంగారి స్వామి అన్నారు. ప్రపంచ ఆస్టియోపోరోసిస్ లేదా బోలు ఎముకల వ్యాధి దినం సందర్భంగా రెనీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన 'డా: బంగారి స్వామితో ముఖాముఖి' కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, నగర పౌరులను ఉద్దేశించి మాట్లాడుతూ పటిష్ట ఎముకల ఆరోగ్య పరిరక్షణకు కావలసిన విటమిన్-డి పొందడానికి ప్రతి రోజు ఉషోదయాన సూర్య కిరణాలు పడేటట్లు ఎండలో అరగంట పాటు నడవడం, సూర్య నమస్కారాలు, యోగాసనాలు చేయడం మన జీవనశైలిలో భాగం చేసుకోవాలని సూచించారు. దీనికి తోడుగా 50 ఏండ్లు దాటిన వయోజనులు ఎముకల వ్యాధుల పట్ల తగు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పురుషుల కన్న మహిళలకు ఎముకల ఆరోగ్య సమస్యలు అధికంగా నమోదు అవుతున్నాయని తెలిపారు. ఆస్టియోపోరెసిస్ వ్యాధి పలు కారణాలతో వస్తుందని సవివరంగా వివరించారు. వయోవృద్ధులు బాత్ రూంలో, తడిగా ఉన్న నేలపై నడవడంతో జారి పడడంతో వెన్నెముక, తొంటి, చేతి మడిమల వద్ద ఫ్రాక్చర్లు జరుగుతాయని హెచ్చరించారు. సరైన పోషకాహారంతో పాటు పొగాకు, మద్యం లాంటి దురలవాట్లకు దూరంగా ఉన్నపుడే ఎముకల పటిష్టత, సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తాయని తెలిపారు.

రెనీ ఆసుపత్రి డైయటీషియన్ స్ఫూర్తి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం నీళ్లలో నానబెట్టిన నీటిని ఒక గ్లాసు తాగడం, చిరు ధాన్యాలతో చేసిన అల్పాహారం తీసుకోవడం, భోజనంలో ఆకుకూరలు, అన్ని రకాల కూరగాయలు ఉండేలా ప్రణాళికాబద్దంగా ఆహారం తీసుకోవాలని వివరించారు. సమావేశంలో పలువురు అడిగిన ప్రశ్నలకు డా బంగారి స్వామి సరళ భాషలో సమాధానాలను ఇచ్చి అందరి ప్రశంసలు పొందారు.

లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి సమన్వయకర్తగా, లయన్ మేకల అరవింద్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రెండవ ఉప గవర్నర్ లయన్ సింహరాజు కోదండరామ్, పిఆర్‌సీలు లయన్ నర్సింగ రావు, లయన్ ఇనుగుర్తి రమేష్, పిజెడ్‌సిలు, జెడ్‌సిలు లయన్ పి శ్రీహరి రెడ్డి, లయన్ సీతారాంరెడ్డి, లయన్ జగదీశ్వరాచారి, లయన్ మేచినేని సత్యనారాయణ రావు, కార్యదర్శి లయన్ మహేందర్, సంయుక్త కార్యదర్శి లయన్ డా ఎల్లాల లక్ష్మారెడ్డి, జిల్లా మెంటర్ లయన్ సింగమ రాజు, ప్రిన్సిపల్ లయన్ డా వి శ్రీనివాస్, లయన్ కోటేశ్వర్, లయన్ రామచంద్రం, ఆసుపత్రి సిబ్బంది, నగర క్లబ్బుల సభ్యులు, నగర పౌరులు హాజరై అవగాహన పొందారు. అనంతరం శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు డా బంగారి స్వామిని సముచితంగా సన్మానించారు.

# పెద్దపల్లి డీసీపీగా సునీత మోహన్

కరీంనగర్, అక్టోబర్ 20:పెద్దపల్లి డీసీపీగా వి.సునీత మోహన్ ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2012 గ్రూప్ 1లో ఎంపికైన సునీత మోహన్ నల్గొండ సీసీఎస్ డీఎస్పీగా, సూర్యాపేట డీఎస్పీగా, నర్సంపేట ఏసీపీగా పనిచేసి ఏఎస్పీగా పదోన్నతి పొంది కరీంనగర్ పీటీసీ ప్రిన్సిపల్ గా పనిచేశారు. నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందిన నాటినుండి హైదరాబాద్ పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ లో విధులు నిర్వహిస్తున్నారు. అక్కడి నుండి పెద్దపల్లి డీసీపీ గా బదిలీ చేశారు.

# హనుమంతుని వాహనంపై శేషాచలాధీశుడు



తిరుపతి, అక్టోబర్ 19:తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తిరుమలలో కన్నుల పండువగా సాగుతున్నాయి. శేషాచలాధీశుడు రాముని అవతారంలో తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. గురుశిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వవివేచన తెలిసిన మహనీయులు కావున ఈ ఇరువురినీ చూసిన వారికి వేదాలతత్త్వం ఒనగూరుతుంది. ఈ సాయంత్రం 4 గంటలకు పుష్పక విమానంపై, రాత్రి 7గంటలకు గజవాహనంపై శ్రీవారు విహరించనున్నారు

# వ్యవసాయ పరిశోధన మరియు విద్యా శాఖ ప్రత్యేక ప్రచారం 3.0

న్యూఢిల్లీ, అక్టోబర్ 20:డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (ఆంఖీఇ) మరియు దాని అధీన సంస్థలు. కృషి విజ్ఞాన కేంద్రాలు (ఐఐఐలు) మరియు దాని ప్రాంతీయ కార్యాలయాలతో సహా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఎఅంఖీ); అగ్రికల్చరల్ సైంటిస్ట్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (యాఖీః) మరియు మూడు సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలు (అంజ) మరియు వాటి కాలేజీలు భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచారం 3.0లో చురుకుగా పాల్గొంటున్నాయి.

ప్రత్యేక ప్రచారం 3.0లో సమీక్ష కోసం గుర్తించబడిన 19843 భౌతిక ఫైల్‌లు మరియు 4717 ఇ-ఫైళ్లలో 11062 భౌతిక ఫైల్‌లు సమీక్షించబడ్డాయి, అయితే 5470 భౌతిక ఫైల్‌లు తొలగించబడ్డాయి.

2618 ఎలక్ట్రానిక్ ఫైళ్లు కూడా ఇప్పటి వరకు మూసివేయబడ్డాయి. ఇంకా, అక్టోబర్ 02-31, 2023లో "స్వచ్ఛతపై ప్రత్యేక ప్రచారం" కోసం 3326 నంబర్‌ల లక్ష్యం నిర్దేశించబడింది

మరియు ఇప్పటివరకు 1884 'స్వచ్ఛత ప్రచారాలు' నిర్వహించబడ్డాయి.

దాదాపు 87475 చదరపు అడుగుల స్థలం విడుదలై రూ.

# కాంగ్రెస్‌కు చెరుకు సుధాకర్ రాజీనామా

-కాంగ్రెస్‌లో సామాజిక న్యాయం లేదు..

-టికెట్ల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన

హైదరాబాద్ ఒకబెర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు ఇప్పటికే జిట్టా బాలకృష్ణారెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరగా..నేడు డాక్టర్ చెరుకు సుధాకర్ కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం లేదని, టికెట్ల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తూ అగ్ర వర్ణాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి రాసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు. నకిరేకల్ టికెట్ విషయంలో అసంతృప్తిగా ఉన్న ఆయన, తన రాజీనామాకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒంటెద్దు పోకడలు కూడా కారణమన్నారు. కాగా, ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండటంతో కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారింది. ఎప్పుడు ఎవరు ఉంటారో ఎవరు పార్టీని వీడుతారో తెలియని అయోమయం నెలకొందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

# బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నా జిట్టా బాలకృష్ణారెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, టీఎనీజవోల సంఘం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో బాలకృష్ణారెడ్డి, రాజేందర్ గులాబీ గూటికి చేరారు. వీరిద్దరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ లోకి తనను ఆహ్వానించినందుకు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తుంటే ఒళ్లు పులకరించింది. సీఎం కేసీఆర్ తనను మనస్పూర్తిగా ఆహ్వానించినందుకు ధన్యవాదాలు చెప్పారు. రామన్న, హరీశ్ అన్న నాయకత్వంలో అడుగులో అడుగేసి నడుస్తానని స్పష్టం చేశారు. గౌరవం ఉన్నచోటుకే ఉద్యమకారులంతా రావాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొద్దామన్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని జిట్టా బాలకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# చివరి దశకు చేరుకున్న 'నా మట్టి నా దేశం' కార్యక్రమం

న్యూఢిల్లీ, అక్టోబర్ 20: 'నా మట్టి నా దేశం' కార్యక్రమం చివరి దశకు చేరుకుంది. కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా అమృత కలశ యాత్రలు జరుగుతున్నాయి. దేశంలో ప్రతి ఇంటికి చేరుకోవాలని లక్ష్యంగా 'నా మట్టి నా దేశం' కార్యక్రమం జాతీయ స్థాయిలో అమలు జరుగుతోంది. వివిధ మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, నెహ్రూ యువ కేంద్రాలు, ప్రాంతీయ సాంస్కృతిక కేంద్రాలు, కేంద్ర సాయుధ బలగాలు,కేంద్ర ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ , తంతి తపాలా శాఖ, బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యక్రమంలో పాల్గొంటున్నాయి. ప్రతి గ్రామం, ప్రతి బ్లాకులో ప్రతి ఇంటి నుంచి మట్టి సేకరించడానికి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. సమాజ సేవ, దేశం పట్ల గౌరవాన్ని చూపిస్తూ ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. 'నా మట్టి నా దేశం' కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సాంస్కృతిక కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. దేశంలో ఇప్పటికే 3800 బ్లాకులు 'నా మట్టి నా దేశం' కార్యక్రమం నిర్వహించాయి. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొంటున్నారు.

మాండ్యలో తాలూకా స్థాయిలో 'నా మట్టి నా దేశం' కార్యక్రమం నిర్వహించారు. గుజరాత్ రాష్ట్రం కడనా బ్లాక్, కుమటా, కార్వార్ లో కార్యక్రమం జరిగింది. అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అమృత కలశాన్ని డిసి లాంగ్డింగ్ జిల్లాకు అస్సాం రైఫిల్స్ అందజేసింది.

దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వీరుల గౌరవార్థం 'నా మట్టి నా దేశం' కార్యక్రమం 2023 ఆగస్టు 9 న ప్రారంభమయింది. 2021 మార్చి12 న , 2021న ప్రారంభమైన 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ముగింపు కార్యక్రమంగా 'నా మట్టి నా దేశం' కార్యక్రమం అమలు జరుగుతోంది. ప్రజల భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా 200,000 కార్యక్రమాలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. 'నా మట్టి నా దేశం' కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ రోజు వరకు 36 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలో 233,000 కంటే ఎక్కువ శిలాఫలకాలను నిర్మించారు. పంచప్రాన్ ప్రతిజ్ఞతో దాదాపు 40 మిలియన్ సెల్ఫీలు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ అయ్యాయి. ధైర్య సాహసాలు ప్రదర్శించిన వారిని సన్మానించడానికి దేశవ్యాప్తంగా 200,000కి పైగా సన్మాన కార్యక్రమాలు జరిగాయి. వసుధ వందన్ కార్యక్రమం కింద , 236 మిలియన్లకు పైగా దేశీయ మొక్కలు నాటారు. 263,000 అమృత వాటికలను నిర్మించారు.

దేశం వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభమైన అమృత కలశ యాత్రలు 2023 అక్టోబర్ 30, 31, 2023 తేదీల్లో కర్తవ్య పద్ చేరుకుంటాయి. ముగింపు కార్యక్రమంలో దేశ ఏకత్వం, వైవిధ్యానికి ప్రతీకగా ఒక స్మారక కలశాన్ని ఏర్పాటు చేస్తారు. దీనిలో దేశం వివిధ ప్రాంతాల్లో సేకరించిన మట్టిని కలుపుతారు. కలశాన్ని అమృత వాటిక, అమృత్ మహోత్సవ్ మెమోరియల్‌లో ప్రతిష్టిస్తారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆకర్షణీయమైన లైట్ అండ్ సౌండ్ ప్రదర్శన ఉంటుంది. దేశ సమైక్యత చాటే విధంగా జరిగే ముగింపు కార్యక్రమంతో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం ముగుస్తుంది.

# ఓడిన బంగ్లాదేశ్.. పాకిస్థాన్ నటి కోరిక తీరలేదు !

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వరల్డ్‌కప్‌లో ఇండియాపై బంగ్లాదేశ్ గెలిస్తే, అప్పుడు ఆ దేశ క్రికెటర్‌తో ఢాకాలో డేటింగ్ చేస్తానని పాకిస్థాన్ నటి సేహర్ షిన్వారి వెల్లడించిన విషయం తెలిసిందే. కానీ గురువారం జరిగిన మ్యాచ్‌లో ఇండియా జట్టు ఏడు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం సాధించింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా నెగ్గిన తర్వాత .. బంగ్లా క్రికెటర్లను రెచ్చగొట్టే రీతిలో పాక్ నటి పోస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే బంగ్లా కూడా ఓడిపోవడంతో ఆ నటి ఇప్పుడు కొత్త డైలాగ్ కొట్టారు. షెన్వార్ కోరిక తీరకపోవడంతో.. ఆమె కొంత ఓదార్పు వ్యాఖ్యలు చేసి ంది. బెంగాలీ టైగర్స్ బాగా ఆడారని, కనీసం మీరైనా ఇండియాకు స్వం తగడ్డపై గట్టి పోటీ ఇచ్చారని ఆమె పేర్కొన్నది. తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది.

# పండుగ సీజన్‌లో నిత్యావసర ఆహార వస్తువుల ధరలు స్థిరంగా ఉంటాయి: కార్యదర్శి, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 20:ఆహార, ప్రజాపంపిణీ శాఖ కార్యదర్శి శ్రీ సంజీవ్ చోప్రా ఈరోజు ఇక్కడ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ధరల స్థిరీకరణ కోసం ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటున్నందున, పండుగ సీజన్‌లో నిత్యావసర ఆహార వస్తువుల ధరలు స్థిరంగా ఉంటాయని అన్నారు.

ఏడాది పొడవునా సరసమైన ధరకు దేశీయ వినియోగదారులకు చక్కెర తగినంత లభ్యతను నిర్ధారించడానికి, భారత ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు చక్కెర ఎగుమతులపై 'నియంత్రణ' కొనసాగించింది. ఇది దేశంలో చక్కెర ఆరోగ్యకర నిల్వలను నిర్ధారిస్తుంది మరియు ఇథనాల్ బ్లెండెడ్ విత్ పెట్రోల్ (BP) కార్యక్రమం కింద పచ్చని ఇంధనం కోసం భారతదేశం చేస్తున్న ప్రయత్నాలలో స్థిరత్వాన్ని కాపాడుతుంది.

DGFT తన నోటిఫికేషన్ నెం. 36/2023 18 అక్టోబర్ 2023 నాటి నోటిఫికేషన్ ప్రకారం, భారత ప్రభుత్వం ఊు కోడ్‌లు 1701 14 90 మరియు 1701990 తర్వాత చక్కెర (ముడి చక్కెర, వైట్ షుగర్, రిఫైన్డ్ షుగర్ మరియు ఆర్గానిక్ షుగర్) ఎగుమతిపై పరిమితుల తేదీని పొడిగించింది. అక్టోబర్, 2023 తదుపరి ఉత్తర్వుల వరకు.

ఈ విధానంతో, 140 కోట్ల మంది గృహ వినియోగదారులకు చక్కెర లభ్యతలో ఎటువంటి అడ్డంకులు లేకుండా వారి ఆసక్తికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం తన నిబద్ధతను మళ్లీ ప్రదర్శించింది. అంతర్జాతీయంగా చక్కెర ధరలు 12 ఏళ్లుగా అత్యధికంగా ఉన్నప్పటికీ, భారతదేశంలో చక్కెర ప్రపంచంలోనే అత్యంత చౌకగా ఉంది మరియు దేశంలోని రిటైల్ చక్కెర ధరలలో నామమాత్రపు పెరుగుదల ఉంది, ఇది రైతులకు చెరకు ఎఫ్ఆర్‌పి పెరుగుదలకు అనుగుణంగా ఉంది. . గత 10 సంవత్సరాలలో, రిటైల్ చక్కెర ధరలలో సగటు ద్రవ్యోల్బణం సంవత్సరానికి 2% ఉంది.

అదనంగా, దేశీయ మార్కెట్‌లో చక్కెర తగినంత లభ్యతను నిర్ధారించడానికి చక్కెర మిల్లుల నెలవారీ పంపకాలను ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. ఇంకా, అన్ని వ్యాపారులు/ టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు, పెద్ద చైన్ రిటైలర్లు, చక్కెర ప్రాసెసర్లు తమ చక్కెర నిల్వల స్థానాన్ని పోర్టల్‌లో వెల్లడించాలని ప్రభుత్వం దేశవ్యాప్తంగా చక్కెర నిల్వలను పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఈ చర్యలు చక్కెర రంగం యొక్క మెరుగైన పర్యవేక్షణను నిర్ధారించడానికి మరియు మార్కెట్‌లో చక్కెర తగినంత సరఫరాను సులభతరం చేయడానికి ఉద్దేశించబడ్డాయి. హోర్డింగ్ మరియు స్పెక్యులేషన్‌ను నిరోధించడం ద్వారా సమతుల్య మరియు న్యాయమైన చక్కెర మార్కెట్‌ను నిర్వహించడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రయత్నాలు దేశవ్యాప్తంగా ఉన్న వినియోగ దారులందరికీ చక్కెర అందుబాటులో ఉండేలా చూడాలనే లక్ష్యంతో ఉన్నాయి. ప్రభుత్వం యొక్క క్రియాశీల చర్యలు స్థిరమైన మరియు సమానమైన చక్కెర మార్కెట్ వాతావరణాన్ని ప్రోత్సహించడంలో దాని అంకితభావాన్ని నొక్కి చెబుతున్నాయి.

ఈ చక్కెర ఎగుమతి విధానం చక్కెర ఆధారిత ఫీడ్‌స్టాక్‌ల నుండి ఇథనాల్ ఉత్పత్తికి స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది. ESY 2022-23లో, భారతదేశం సుమారు 43 LMT చక్కెరను ఇథనాల్ వైపు మళ్లించింది, దీని ద్వారా చక్కెర ఆధారిత డిస్టిలరీలకు సుమారు - 24,000 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. రైతుల చెరకు బకాయిలను సకాలంలో చెల్లించడంలో మరియు చక్కెర రంగాన్ని స్వయం సమృద్ధిగా మార్చడంలో ఈ ఆదాయం చక్కెర పరిశ్రమకు సహాయపడింది.

చెరకు మరియు పంచదారపై సముచిత ప్రభుత్వ విధానాలు చక్కెర మిల్లులు సుమారు 1.09 లక్షల కోట్లు చెల్లించాయని నిర్ధారించాయి మరియు తద్వారా 2022-23 చక్కెర సీజన్‌లో 95% కంటే ఎక్కువ చెరకు బకాయిలు క్లియర్ చేయబడ్డాయి మరియు మునుపటి సీజన్లలో 99.9% చెరకు బకాయిలు క్లియర్ చేయబడ్డాయి. . అందువల్ల, చెరకు బకాయిలు అన్ని సమయాలలో తక్కువ స్థాయిలో ఉన్నాయి మరియు మిగిలిన బకాయిలను కూడా త్వరగా క్లియర్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# వైఎస్‌ఆర్ లేని కాంగ్రెస్ ఎక్కడిది : నీలం రమేష్

హైదరాబాద్, అక్టోబర్ 20: (నేటినిజం ప్రతినిధి) కొన్ని కోట్ల గుండెల్ని గెలిచిన వైఎస్‌ఆర్ ను, కాంగ్రెస్ పార్టీ మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి, కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ నీలం రమేష్. తెలంగాణలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఏ కాంగ్రెస్ లీడర్ అయినా తిరుగుతున్నారు అంటే, అది కేవలం రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ధైర్యమే అని ఆయన పేర్కొన్నారు.

వైఎస్‌ఆర్ పేరు చెబితే ప్రజలకు ఎక్కడ ఆయన తనయ షర్మిల గుర్తుకు వస్తుందోనన్న భయంతోనే కనీసం రాజశేఖర్ రెడ్డి పేరును కూడా ప్రస్తావించడం లేదని రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీల తీరును తీవ్రంగా తప్పుబట్టారు.

తెలంగాణలో పదేపదే వైఎస్‌ఆర్ చేసిన అభివృద్ధిని చూపించి, ఓట్లు అడుక్కుంటున్న ఈ రేవంత్, షబ్బీర్ అలీలకు కనీసం ఆయన పేరును తలుచుకోవాలన్న సోయ కూడా లేదా అని ప్రశ్నించారు.

తెలంగాణలో రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పి, ఓట్లు దండుకోవాలనుకుంటున్న కాంగ్రెస్ నేతలకు సిగ్గు, శరం ఉంటే ముందు వైఎస్‌ఆర్ కుంటుంబ సభ్యులను తలుచుకోవలని హితవు పలికారు.

ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు కేవలం పేపర్లకే పరిమితమని అదే వైఎస్‌ఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చిరస్మరణీయమని పునరుద్ఘాటించారు.

ప్రతి అవ్వ, తాత నవ్వులో ఆరోగ్యశ్రీ ఉందన్న నీలం రమేష్, కొన్ని లక్షల ప్రాణాలను కాపాడిన 108, ఇవాళ వేల సంఖ్యలో ఉద్యోగాలు చేస్తున్న యువతకు ఫీజు రీయంబర్స్మెంట్ యాదికి ఉందని తెలిపారు. తెలంగాణలో వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ ప్రభంజనం ఖాయమన్న నీలం రమేష్, కామారెడ్డిలో షబ్బీర్ అలీకి ఓటమి రుచి చూపిస్తానని సవాల్ విసిరారు.



# వ్యయ విభాగం మరియు దాని అనుబంధ మరియు అధీన కార్యాలయాలు ప్రత్యేక ప్రచారం 3.0ని పాటిస్తాయి



న్యూఢిల్లీ, అక్టోబర్ 20:డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ (DoE), ఆర్థిక మంత్రిత్వ శాఖ, స్వచ్ఛతను సంస్థాగతీకరించడానికి మరియు డిపార్ట్‌మెంట్‌లోని వివిధ కేటగిరీల కింద పెండింగ్‌ను తగ్గించడానికి పెండింగ్‌లో ఉన్న విషయాలను పారవేయడం కోసం ప్రత్యేక ప్రచారాన్ని 3.0 అమలు చేస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల మొత్తం పరిశుభ్రతను మెరుగుపరచడం మరియు ప్రభుత్వ కార్యాలయాలతో సామాన్య ప్రజల అనుభవాన్ని మెరుగుపరచడం ఈ ప్రచారం లక్ష్యం.

2023 సెప్టెంబర్ 15 నుండి 30 వరకు ప్రత్యేక ప్రచారం 3.0 యొక్క సన్నాహక దశలో, DoE వివిధ కేటగిరీల కింద లక్ష్యాలు/ కార్యకలాపాలను గుర్తించింది. అమలు దశ నుండి లి.వ.ట. అక్టోబరు 2, 2023న, ప్రజా ఫిర్యాదులు, పబ్లిక్ గ్రీవెన్స్ అప్పీల్స్, MP రిఫరెన్స్‌లు, రాష్ట్ర ప్రభుత్వ సూచనలు, ఇంటర్ మినిస్టీరియల్ రిఫరెన్స్, PMO రిఫరెన్స్‌లు మరియు రూల్స్/ ప్రొసీజర్‌లు మొదలైన వాటికి సంబంధించి గుర్తించబడిన పెండెన్సీలను DoE లిక్విడేట్ చేయడం ప్రారంభించింది. ఫైళ్లు. ప్రచారం కోసం అమలు దశ అక్టోబర్ 31, 2023 వరకు కొనసాగుతుంది మరియు ఈ దశ యొక్క మిగిలిన కాలంలో, గుర్తించబడిన లక్ష్యాల గరిష్ట పారవేయడంపై దృష్టి కేంద్రీకరించబడుతుంది.

పెండెన్సీలను గుర్తించడం మరియు లిక్విడేట్ చేయడంతో పాటు, ప్రత్యేక ప్రచారం 3.0లో భాగంగా DoE కింది నేపథ్య కార్యకలాపాలు/ పద్ధతులను కూడా చేపట్టింది:-

పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించేందుకు 29 సెప్టెంబర్ 2023న డిపార్ట్‌మెంట్ అధికారులు/ సిబ్బందికి ఆర్థిక కార్యదర్శి స్వచ్ఛతా హి సేవా ప్రతిజ్ఞ మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా ప్రమాణం చేశారు. ఆనీఇ కింద అటాచ్డ్/సబార్డినేట్ కార్యాలయాలు కూడా తమ కార్యాలయాల్లో స్వచ్ఛతా ప్రతిజ్ఞను నిర్వహించాయి.

ప్రచారం యొక్క సన్నాహక దశలో నార్త్ బ్లాక్‌లోని కార్యాలయాలు మరియు భవన ప్రాంగణాలను డిపార్ట్‌మెంట్ సీనియర్ అధికారులు తనిఖీ చేశారు మరియు అత్యున్నత ప్రమాణాల పరిశుభ్రతను నిర్వహించడంపై దృష్టి పెట్టారు.

ప్రత్యేక ప్రచారం 3.0 కింద ప్రత్యేక చొరవలో భాగంగా, ఆనీఇలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్/పారిశుద్ధ్య సిబ్బంది కోసం న్యూ ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో 5 అక్టోబర్ 2023న సఫాయిమిత్ర సురాకాశ శివిర్ నిర్వహించబడింది. ఈ ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా 100 మందికి పైగా లబ్ది పొందారు. ప్రత్యేక కార్యదర్శి (పర్స.) నుండి ముగింపు గమనిక మరియు వైద్యులు మరియు వారి సహాయక సిబ్బందిని సత్కరించడంతో శిబిరం ముగిసింది.

# లీటర్ పెట్రోల్ రూ.25కే!..

## -బయో-ఇథనాల్ వినియోగంతో సాధ్యమేనన్న కేంద్ర మంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఇథనాల్ ఆధారిత వాహనాల వినియోగంతో ఎన్నో ప్రయోజనాలున్నాయని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ క్రమంలోనే ఇథనాల్‌ను వాడుకొంటే 25 రూపాయలకే లీటర్ పెట్రోల్‌ను పొందవచ్చని చెప్పారు. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో గరిష్ఠంగా లీటర్ పెట్రోల్ రూ.120 పలుకుతున్నదన్న ఆయన.. 60 శాతం విద్యుత్తు, 40 శాతం బయో-ఇథనాల్ మిశ్రమంతో ఇంధన ఖర్చును పెద్ద ఎత్తున తగ్గించుకోవచ్చని తెలిపారు. ఇథనాల్ వాడకంతో రైతులకు కూడా భారీ ప్రయోజనం చేకూరుతుందని, ముడి చమురు దిగుమతుల కోసం ఏటా ఖర్చు చేసే లక్షల కోట్ల రూపాయలనూ మిగుల్చుకోవచ్చని వివరించారు. కాలుష్యం కూడా బాగా తగ్గుతుందని పేర్కొన్నారు. కాగా, ఇథనాల్ ఓ పునరుత్పాదక ఇంధనం. రకరకాల మొక్కల నుంచి దీన్ని ఉత్పత్తి చేస్తారు. వివిధ మిశ్రమాలతో కలిపి వాహన ఇంధనంగా దీన్ని ఉపయోగించవచ్చు. దేశీయ ఆటో రంగ కంపెనీలు ఇథనాల్ ఆధారిత వాహనాలను ఉత్పత్తి చేసే దిశగా అడుగులు వేయాలని మంత్రి కోరుతున్నారు. అయితే మూడున్నర నెలల క్రితం ఈ ఏడాది జూలైలోనూ గడ్కరీ.. ఇథనాల్ ప్రయోజనాలను చెప్పగా, అప్పుడు లీటర్ రూ.15కే పెట్రోల్‌ను పొందవచ్చునడం గమనార్హం.

# 3.0 అమలు దశ యొక్క మూడవ వారంలో రక్షణ శాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 20:రక్షణ శాఖ ప్రత్యేక ప్రచారం 3.0 యొక్క అమలు దశ (02-31 అక్టోబర్, 2023) యొక్క మూడవ వారంలో ఉంది, దానితో పాటు స్వచ్ఛత అభియాన్. ప్రత్యేక ప్రచారం 3.0 యొక్క సన్నాహక దశలో, రక్షణ శాఖ భారతదేశం అంతటా మొత్తం 3066 లొకేషన్‌లు/సైట్‌లను గుర్తించింది, ఇక్కడ స్వచ్ఛత అభియాన్‌ను ప్రజల-కేంద్రీకృత నిశ్చితార్థం చేపట్టాలి. ఈ స్థానాలు కంట్రోలర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, మిలిటరీ హాస్పిటల్స్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్, ఇండియన్ కోస్ట్ గార్డ్, సైనిక్ స్కూల్స్, క్యాంటీన్ స్టోర్స్ డిపార్ట్‌మెంట్ మరియు కంటోన్మెంట్స్ వంటి వివిధ సంస్థలకు సంబంధించినవి. 18.10.23న వ్యాపారం ముగిసే సమయానికి, 1832 అటువంటి సైట్‌లు ఇప్పటికే కవర్ చేయబడ్డాయి.

18.10.2023 వరకు మొత్తం 28,859 అటువంటి ఫైళ్లను ఇప్పటికే సమీక్షించబడ్డాయి మరియు అలాంటి 16,485 ఫైళ్లను తొలగించాలని ప్రతిపాదించబడింది. 18.10.23న వ్యాపారం ముగిసే సమయానికి, మొత్తం 92,850 చదరపు అడుగుల స్థలం ఖాళీ చేయబడింది మరియు ఖండించబడిన వాహనాల వేలం మరియు ఇతర స్క్రాప్ మరియు వాడుకలో లేని ఓటమ్‌లను పారవేయడం ద్వారా రూ. 55.43 కోట్ల ఆదాయం వచ్చింది.

కొనసాగుతున్న ప్రచారంలో అమలు చేయబడిన ఉత్తమ పద్ధతులలో భాగంగా, కంటోన్మెంట్ బోర్డ్ డెహ్రాడూన్ పాలిథిన్ వ్యర్థాలను పారవేయడం కోసం డెహ్రాడూన్ కంటోన్మెంట్ ప్రాంతంలో "పాలిథీన్ కచ్రా బ్యాంక్"ని ప్రారంభించింది. పాలిథిన్ వ్యర్థాలు అంటే చిప్స్ రేపర్, పాలిథిన్ ప్యాకింగ్ బ్యాగులు, పాలిథిన్ బస్తాలు మొదలైన వాటిని ప్రజల నుండి కిలో రూ.03/- చొప్పున కొనుగోలు చేస్తారు. కంటోన్మెంట్ ప్రాంతంలోని మూడు ప్రదేశాల్లో పాలిథిన్ కచ్రా బ్యాంకుల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

సేకరించిన పాలిథిన్ వ్యర్థాలను హై డెన్సిటీ కాంపోజిట్ పాలిమర్ (ఊఆఅఖ) టైల్స్, బోర్డులు మొదలైన వాటి తయారీకి ఉపయోగిస్తారు. కంటోన్మెంట్ బోర్డు ప్రతి నెలా కనీసం 70 టన్నుల నుండి గరిష్టంగా 100 టన్నుల పాలిథిన్ వ్యర్థాలను కొనుగోలు చేస్తుంది.

ప్రజలు తమ ఇంటి మూలలో పాలిథిన్ వ్యర్థాలను నిల్వ చేసి, పాలిథిన్ వ్యర్థాలను విక్రయించడానికి నెలలో ఏ రోజున అయినా సమీపంలోని "పాలిథిన్ కచ్రా బ్యాంక్"కి వెళ్లవచ్చు. అంతే కాకుండా ఇంటి నుండి చెత్తను సేకరించే వ్యక్తికి కూడా పాలిథిన్ వ్యర్థాలను ఇవ్వవచ్చు.

# ఆరోగ్య సురక్ష కార్యక్రమం అద్భుతం: కర్రి వేణుమాధవ్




రామచంద్రపురం అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా రూపొందించి క్షేత్రస్థాయిలో అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అద్భుతమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ తెలియజేశారు. ఈ పథకం యొక్క పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి ఆయన శుక్రవారం అమలాపురం జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలో బాలాంత్రకం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ సమాచార సినిమాటోగ్రఫీ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గారితో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వైద్య బృందం గ్రామంలో ప్రతి కుటుంబయొక్క వివరాలతో పాటుగా ఆరోగ్య విషయాలను గ్రామస్థాయిలో అందరికీ చైతన్యం చేయడం ప్రతివారు ఆరోగ్య జాగ్రత్తలు పాటించే విధంగా సూచనలు చేసే విధానం అద్భుతంగా ఉన్నదని వేణుమాధవ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ప్రశంసించారు అలాగే నవంబర్ 15 నుండి రాష్ట్రంలో సమగ్ర కులాల గణన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్లో ప్రారంభిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి మొదటి నుంచి రాష్ట్రంలో ముందడుగు వేయడానికి కృషిచేసిన మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఘనంగా సన్మానించారు కర్రి వేణుమాధవ్ ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు

# NeGD డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్ కింద స్టేట్ కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌ని నిర్వహిస్తుంది

న్యూఢిల్లీ, అక్టోబర్ 20:డిజిటల్ పరివర్తన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కేరళలో 19-20 అక్టోబర్ 2023 తేదీలలో రాష్ట్ర డిజిటల్ హెల్త్ మిషన్, వ్యవసాయ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ వంటి 13 రాష్ట్ర శాఖలకు చెందిన 42 మంది అధికారుల భాగస్వామ్యంతో వర్క్‌షాప్ నిర్వహించబడుతోంది. గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్, గ్రామీణాభివృద్ధి, డెయిరీ డెవలప్‌మెంట్, పోలీస్ డిపార్ట్‌మెంట్ మొదలైనవి. రెండు రోజుల ఇంటెన్సివ్ వర్క్‌షాప్ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక కార్యక్రమాలను అవలంబించడం మరియు అమలు చేయడంలో కొనసాగింపును కొనసాగించడానికి వివిధ రాష్ట్ర శాఖల ఆధ్వర్యంలో పనిచేస్తున్న IT బృందాన్ని సన్నద్ధం చేయడానికి ఉద్దేశించబడింది.

రాష్ట్ర కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాపలను నేషనల్ ఇ-గవర్నెన్స్ విభాగం, ఎలక్ట్రానిక్స్ ఉ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, దాని కెపాసిటీ బిల్డింగ్ స్కీమ్ కింద వారి నాలెడ్జ్ పార్టనర్‌ల సహకారంతో అందిస్తోంది. ఈ వర్క్‌షాప్‌ల లక్ష్యం సేవా డెలివరీని మెరుగుపరచడంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల సామర్థ్యాన్ని మరియు కొత్త డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌లకు అనుగుణంగా విధానాలు మరియు వ్యూహాలను ఎలా రూపొందించాలి. ఈ వర్క్‌షాప్‌ను E & IT విభాగం కార్యదర్శి డాక్టర్ రథన్ యు కేల్కర్ మరియు KSITM డైరెక్టర్ శ్రీమతి నిమా అరోరా, NeGD మరియు వాధ్వాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉ పాలసీ (WITP) అధికారులతో కలిసి ప్రారంభించారు.

రాష్ట్రంలో సమర్థవంతమైన మరియు సమర్థవంతమైన పాలన కోసం ఈ సాంకేతికతలను ఉపయోగించుకోవడంలో ఈ వర్క్‌షాప్ సహాయపడుతుందని సెక్రటరీ సూచించారు.

ఈ వర్క్‌షాప్ అధికారుల రోజువారీ పనితీరులో చెప్పుకోదగ్గ పరివర్తనను తీసుకురాగలదని, వారి అవసరాలకు సరైన పరిష్కారాన్ని అమలు చేయడానికి ఈ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో ఏది సహాయపడుతుందో నిర్ణయించడానికి ప్రభుత్వ అధికారులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని డైరెక్టర్ నొక్కిచెప్పారు. విభాగాలు.

రాష్ట్ర సమస్యాత్మక ప్రాంతాలు, నిజ జీవిత వినియోగ కేసులు, సాధనాలపై ప్రదర్శనలు మరియు ఆలోచనలను కాన్సెప్ట్‌లు, పైలట్‌లు లేదా ప్రాజెక్ట్‌లకు రుజువుగా మార్చే దృక్పథంపై ఇంటరాక్టివ్ సెషన్‌ల కోసం వర్క్‌షాప్ పరిశ్రమ మరియు ప్రభుత్వం నుండి విషయ నిపుణుల శ్రేణిని ఒకచోట చేర్చింది.

ఆగస్టు 2023లో ప్రారంభించబడిన ఈ వర్క్‌షాప్‌లు ప్రభుత్వం మరియు పరిశ్రమల కన్సార్టియం మధ్య భాగస్వామ్యంతో విశిష్టమైనవి, తద్వారా ప్రభుత్వ సేవలను అందించడం, పాలనను పటిష్టం చేయడం మరియు మెరుగైన సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం కోసం అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ప్రభుత్వం సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు. కేరళలో రాబోయే వర్క్‌షాప్‌లు ప్రభుత్వం మరియు క్లౌడ్ కంప్యూటింగ్ కోసం డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్‌లో ప్లాన్ చేయబడ్డాయి.

# సిఎం పదవి కంటే ఏపి ప్రజల భవిష్యత్ ముఖ్యం - పవన్ కల్యాణ్

అమరావతి, అక్టోబర్ 20: ఏపీలో జరగబోయే ఎన్నికల్లో కలిసి నడవాలని టీడీపీతో కలసి నడవాలని జనసేనాని పవన్ కల్యాణ్ తన పార్టీ కార్యకర్తలను కోరారు. ఒకట్రెండు చోట్ల ఇబ్బందులు ఉన్నప్పటికీ కలిసి ముందుకెళ్లాలని జనసేన పార్టీ కార్యకర్తకలకు సూచించారు. జనసేన-టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా పనిచేయాలని ఉద్బోధించారు. జనసేన పార్టీలో వివిధ కమిటీల్లో స్థానం పొందిన 16 మందికి పవన్ కళ్యాణ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో సమస్యలను సరిచేసుకుంటూ ముందుకు వెళదామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన విజయభేరి మోగించాలని, ఆ దిశగానే టీడీపీతో కలిసి వెళుతున్నామని వివరించారు. ఇవాళ తాము సీఎం పదవి కంటే ప్రజల భవిష్యత్తుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతికూల సమయాల్లోనే నాయకుడి ప్రతిభ ఏంటో తెలుస్తుందని పవన్ పేర్కొన్నారు.

రాష్ట్రానికి మనం బలమైన రీతిలో దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకరి అండదండలు లేకుండా జనాదరణతో ఇంత దూరం వచ్చామని వివరించారు. నాడు 150 మంది క్రియాశీల సభ్యులతో పార్టీ ప్రారంభమైందని, ప్రస్తుతం పార్టీలో 6.5 లక్షల మందికి పైగా సభ్యులు ఉన్నారని వెల్లడించారు. పార్టీ పరంగా ఏ నిర్ణయమైనా తానొక్కడినే తీసుకోవడంలేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీకి కళ్లు, చెవులు క్రియాశీల సభ్యులేనని అన్నారు. ప్రజల్లో ఉన్న మనోభావాలను, క్రియాశీల సభ్యుల అభిప్రాయాలను పలు నివేదికల ద్వారా తెలుసుకుంటున్నానని వెల్లడించారు. అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే టీడీపీతో కలిసి ముందుకు వెళుతున్నామని ఉద్ఘాటించారు.

# ఎన్నికలకు సంబంధించిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు స్ట్రాంగ్ రూమ్‌లలో బద్రపరచాలి

మెదక్, అక్టోబర్ 20:(నేటినిజం ప్రతినిధి):శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో రాజకీయ పార్టీల ప్రతినిధులు అయినా సయ్యద్ ఇష్రత్ ంఎఓఎఓ , గౌస్ కురేషి ఃఖీూ, అంజనేయు కాంగ్రెస్, ఐ. నర్సింహులు ఃఖ, ః.బస్వరాజు అఖఓ, ఓఆ అఫిజ్ ఎఆఖ ,ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని రెండు నియోజక వర్గాల్లో 4,34,900 మంది ఓటర్లున్నారని, 579 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు 25 శాతం , వివి ఫ్యాట్ లు 40 శాతం అదనంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి ర్యాండమైజేషన్ లో ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా ఆటోమాటిక్ గ నియోజక వర్గం, పోలింగ్ బూత్ వారీగా ఏ ఏ యంత్రాలు కేటాయించాలో జనరేట్ చేసిన జాబితాను అందజేస్తూ రేపు శనివారం ఉదయం 9.00 గం' లకు ఏ.వి.ఎం. గోదాములకు రావాలని కోరారు. అక్కడ నియోజక వర్గం వారీగా జనరేట్ చేసిన జాబితా ప్రకారం కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వి.వి.ఫ్యాట్ లను ఆయా నియాజక వర్గాలకు గట్టి భద్రత మధ్య తరలించి అక్కడ ప్రజాప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరుస్తామని అన్నారు. రెండవ దఫా లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ జరుగుతుందని , మూడవ ర్యాండమైజేషన్ లో కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వి వి ప్యాట్లు ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించుటకు సిద్ధం చేస్తామని అన్నారు. పోలింగ్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఏజెంట్లు ఎన్నికల ప్రక్రియ లో, పోలింగ్ సమయంలో ఏమో చేయాలో, తగు శిక్షణ ఇవ్వాలని అధికారులకు కు సూచించారు. ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు, వాహనాలు, సభలు, సమావేశాలు ఏర్పాటు, , డబ్బు పంపిణి, తాయిలాలు ఇవ్వడం వంటివి దృష్టికి వస్తే వెంటనే తెలపాలని, లేకుంటే అభ్యర్థి ఖర్చు క్రిందకు వెళుతుందని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన అసత్య వార్తల పట్ల అప్రమత్తం ఉండాలని, అభ్యంతరకర పోస్టులు ఉండరాదని హితవు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీఓ అంబా దాస్ రాజేశ్వర్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి మెదక్ జిల్లా గారిచే జారీ చేయనైనది

# కార్తీక మాసంలో దేశంలో 23 రోజుల ఏకంగా 35 లక్షల పెళ్లిళ్లు

## -ఊపందుకోనున్న కొనుగోళ్లు.. జరుగనున్నలక్షల కోట్లలో వ్యాపారం

## - ప్రత్యేకంగా సన్నాహాలు చేసుకుంటున్న వ్యాపారులు సంస్థలు

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వచ్చే కార్తీక మాసంలో దేశంలో కేవలం 23 రోజుల సీజన్‌లో ఏకంగా 35 లక్షల పెళ్లిళు జరగనున్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. దీపావళి తర్వాత.. అంటే కార్తీక మాసం తులసి కల్యాణం తర్వాత పెళ్లిళ్ల సీజన్ మొదలవుతుంది. కాబట్టి మరి మరికొద్ది రోజుల్లో పెళ్లిళ్లకు సంబంధి ంచిన కొనుగోళ్లు ఊపందుకోనున్నాయి. లక్షల కోట్లలో వ్యాపారం జరుగను ంది. దాంతో వ్యాపారులు సైతం అందుకోసం ప్రత్యేకంగా సన్నాహాలు చేసుకుంటున్నారు. దీపావళి ముగిసిన వెంటనే ప్రారంభమయ్యే పెళ్లిళ్ల సీజన్‌లో లక్షల కోట్లలో వ్యాపారం జరిగి భారీగా లాభాలు వస్తాయని ట్రేడర్స్ అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది నవంబర్ 23 నుంచి డిసెంబర్ 15 వరకు మొత్తం 23 రోజులపాటు పెళ్లిళ్ల సీజన్ కొనసాగనుంది. ఈ 23 రోజుల వ్యవధిలో మొత్తం 35 లక్షల వివాహాలు జరుగుతాయని అంచనాలు వెల్లడిస్తున్నాయి. దాదాపు రూ.4.25 లక్షల కోట్ల వ్యాపారం జరిగే అవకాం ఉన్నట్లు తెలుస్తోంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ 'క్యాట్' పరిశోధన విభాగం (క్యాట్ రిసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ) ని ఉటంకిస్తూ ఒక నివేదికను విడుదల చేశారు. ఆ నివేదిక ప్రకారం.. దేశంలోని 20 ప్రధాన నగరాల్లో వ్యాపారులు, వివాహ సేవల ప్రదాతలపై ఒక సర్వే నిర్వహించారు. ఒక్క ఢిల్లీలోనే ఈ సీజన్‌లో దాదాపు 3.5 లక్షల పెళ్లిళ్లు జరగనున్నాయి. ఢిల్లీలోనే ఈ 23 రోజుల వ్యవధిలో దాదాపు లక్ష కోట్ల వ్యాపారం జరగనుంది. గత ఏడాది ఇదే కాలంలో 32 లక్షల వివాహాలు జరిగాయి. మొత్తం వ్యాపారం రూ.3.75 లక్షల కోట్లకు చేరింది. ఈ 23 రోజుల పెళ్లిళ్ల సీజన్‌లో దాదాపు 6 లక్షల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ.3 లక్షల చొప్పున ఖర్చవుతుందని అంచనా వేయగా, దాదాపు 10 లక్షల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ.6 లక్షల చొప్పున ఖర్చవుతుందని సీఏఐటీ సెక్రటరీ జనరల్ ప్రవీణ్ తెలిపారు. అదేవిధంగా దాదాపు 12 లక్షల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ. 10 లక్షలు, మరో 6 లక్షల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ. 25 లక్షలు, 50 వేల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ.50 లక్షల చొప్పున, మరో 50 వేల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ.కోటి లేదా అంతకంటే ఎక్కువ ఖర్చవుతుందని సీఏఐటీ అంచనాలు చెబుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్‌లో వ్యాపార అవకాశాలను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా వ్యాపారులు విస్తృతమైన సన్నాహాలు చేశారు. వినియోగదారుల అవసరాలను తీర్చడానికి వ్యాపారులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బాంక్వెట్ హాళ్లు, హోటళ్లు, ఓపెన్ లాన్‌లు, కమ్యూనిటీ సెంటర్లు, పబ్లిక్ పార్కులు, ఫామ్ హౌస్‌లు, వివాహాల కోసం అనేక రకాల స్థలాలు దేశవ్యాప్తంగా పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. ప్రతి పెళ్లిలో ఉపకరణాల కొనుగోలుతో పాటు, టెంట్ డెకరేటర్‌లు, ఫ్లవర్ డెకరేషన్‌లు, క్రాకరీ, క్యాటరింగ్ సర్వీస్, ట్రావెల్ సర్వీస్, క్యాబ్ సర్వీస్, ప్రొఫెషనల్ గ్రూప్‌లు, కూరగాయల విక్రయాలు, ఫోటోగ్రాఫర్‌లు, వీడియోగ్రాఫర్‌లు వంటి అనేక రకాల సేవల ద్వారా వ్యాపారం జోరుగా సాగనుంది. బ్యాండ్-బాజా, షెహనాయి, ఆర్కెస్ట్రా, డీజే, ఊరేగింపు కోసం గుర్రాలు, బండ్లు, లైట్లు, అనేక ఇతర రకాల సేవల ద్వారా కూడా ఈసారి పెద్ద వ్యాపారం జరిగే అవకాశం ఉంది. అదేవిధంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ కూడా పెద్ద వ్యాపార అవకాశంగా మారిందని సర్వే నిర్వాహకులు చెప్పారు.



# ప్రకృతి పూల పండుగ బతుకమ్మ

బోధన్ అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రకృతి పూల పండుగ బతుకమ్మ అని, తెలంగాణ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ బతుకమ్మ అని ఆరోగ్య జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆరోగ్య జ్యోతి అన్నారు. నేడు బోధన్ ఆర్టీసీ కాలనీ యందు జరిగిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న అనంతరం ఆవిడ మాట్లాడుతూ పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని, బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టత ఉన్నదని, ఈ విశిష్టతను పండుగ, సంస్కృతి సంప్రదాయాన్ని పిల్లలకు వివరించి పాటలను నేర్పించాలని ఆమె సూచించారు. తంగేడు పువ్వును రాష్ట్ర పువ్వుగా గుర్తించడం గర్వ కారణమని ఆరోగ్య జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమమునకు ఆర్టీసీ కాలనీలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేస్తూ చని పోతే 30 లక్షల నష్టపరిహారం

## -సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మ్యాన్‌హోల్ పారిశుద్ధ్య కార్మికుల మరణాల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవాళ కీలక తీర్పు ఇచ్చింది. మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేస్తూ ప్రాణాలు విడుస్తున్న కార్మికులకు స్థానిక ప్రభుత్వాలు 30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఓ కేసులో తెలిపింది. జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, అరవింద కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. మాన్యువల్ స్కావెంజర్‌గా పనిచేస్తూ వైకల్యానికి గురైతే వారికి 20 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు తెలిపింది. మాన్యువల్ స్కావెంజింగ్ కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది. స్వల్ప స్థాయిలో ఎవరైనా డ్రైనేజీ వర్కర్‌కు వైకల్యం సంభవిస్తే వారికి 10 లక్షలు ఇవ్వాలని కోర్టు తీర్పునిచ్చింది. సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేస్తూ గత అయిదేళ్లలో దేశంలో సుమారు 347 మంది మరణించారు.

# సుబ్రమణ్య స్వామి ఆలయంలో బాజిరెడ్డి ప్రత్యేక పూజలు



నిజామాబాద్, అక్టోబర్ 20:బోర్గం గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జడ్పిటీసి బాజీరెడ్డి జగన్మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం బోర్గం గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు దుర్గాదేవి మండపాల్లో సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలందరిపై దుర్గాదేవి దివ్య ఆశీస్సులు ఉండాలని ఆయన దుర్గామాతను కోరారు. ఆయన వెంట నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు శ్రీను మధుకర్ రావు, బోర్గం గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీమన్నారాయణ..?

## - హాట్ టాపిక్‌గా కాంగ్రెస్ రేస్ లో శ్రీమన్నారాయణ

## - వైరాఅభ్యర్థిగా రంగం సిద్ధం చేసుకుంటున్న శ్రీమన్నారాయణ?

### - టికెట్ దక్కిది ఎవరికీ ?



ఖమ్మం, అక్టోబర్ 20:(నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితా ప్రకటించారు. మిగతా అభ్యర్థుల ప్రకటన మాత్రం అతి త్వరలోనే ప్రకటిస్తామని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలిపారు. అయితే ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ టికెట్ నాది అంటే నాది అంటూ నాయకులు జోరుగా ప్రచారం మొదలు పెట్టారు ఇప్పటి వరకు ఉన్న సీనియర్ నేతలకు టికెట్ ఇస్తారా.? లేక పార్టీ తలకు టికెట్ కేటాయిస్తారా.?

అనే చర్చ వైరా నియోజకవర్గ ప్రజల్లో నెలకొంది అధిష్టానం అభ్యర్థిని ఎవరిని ప్రకటించేది తెలియదు కానీ ఇప్పుడు మాత్రం నాకే టికెట్ నాకు టికెట్ అంటూ ప్రచారం. మాత్రం జోరుగా ప్రచారంలో ఉంది.

కాంగ్రెస్ అధిష్టానంలో ఇతని గురించి చర్చ కూడా జరిగినట్లు విశ్వాసనియాల వర్గ సమాచారం ..! విద్యావంతుడు, సేవ నిరతి కలిగినవాడు అంగోతు శ్రీమన్ నారాయణకే పట్టం కట్టే అవకాశాలు కనిపిస్తున్నాయని వైరా ప్రజలు భావిస్తున్నారు. నియోజక వర్గం మొత్తం ఒక చర్చ జరుగుతోంది ఎందుకంటే ఆయన స్థానిక వ్యక్తి విద్యావంతుడు అరు సంవత్సరాలు ఉద్యోగ సర్వీస్ ఉండికూడా ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో ఉద్యోగానికి రాజీనామా చేసి ముందు కొస్తున్న వ్యక్తి ఏ వర్గ విభేదాలు లేని అందరివాడుగా వస్తున్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ అధిష్టానం. సోనియా గాంధీ, రాహుల్గాంధీ మల్లికార్జున్ ఖర్గే వంటి ఢిల్లీ పెద్దల సహకారం మెండుగా ఉన్నవాడు అతనకే వైరా టికెట్ వస్తుందని వైరా నియోజకవర్గ అయితే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల కష్టాలు దగ్గరుండి చూసిన ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు అనటంలో అతిశయోక్తి లేదు. ప్రజల కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తి కనుక ఈ నేపధ్యంలో ప్రజలు అవకాశం లేకపోలేదు. రాజకీయ కుటుంబంలో పుట్టిన వ్యక్తి గనుక నియోజకవర్గంలో అంగోతు శ్రీమన్ నారాయణ(శివాజీ )ని వైరా నియోజకవర్గానికి ఎమ్మెల్యే అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు కలిగిన ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యే కావాలని నియోజక వర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

# నల్లు ఇంద్రసేనారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సాయిబాబా

హైదరాబాద్ అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); త్రిపుర గవర్నర్ గా నూతన నియమించబడిన నల్లు ఇంద్రసేనారెడ్డిని తెలుగు రాష్ట్రాల యువ నాయకుడు కె. సాయిబాబా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఎన్నో సేవలు అందించిన ఎన్.ఇంద్రసేనారెడ్డి విద్యార్థి దశ నుండి రాజకీయాల పట్ల ఆశక్తితో 1983, 1985, 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మలక్‌పేట్ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజల గుండెలో నిలిచారని తెలియచేసారు. ఆయన బీజేపీలో జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, రాష్ట్ర అధ్యక్షుడు గా వివిధ హోదాల్లో పని చేసి బిజెపి పార్టీకి గట్టి పునాది చేకూర్చరని అన్నారు. సమన్వయ కమిటీ చైర్మన్‌గా జనవరి 2022లో నియమితుడయ్యాడు. త్రిపుర రాష్ట్ర ప్రజలకు ఉన్నతమైన గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి రూపంలో దొరికాదని తెలుగు రాష్ట్రాల యువ నాయకుడు కె. సాయిబాబా హర్షం వ్యక్తం చేశారు. నల్లు ఇంద్రసేనారెడ్డిని అక్టోబర్ 18న త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు.

# భారతదేశం అంతటా 520 కంటే ఎక్కువ సైట్‌లలో స్వచ్ఛతా డ్రైవ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 20:20 లక్షల చ.అ.లకు పైగా భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ( MHI ) & దాని CPSE లు మరియు AB ద్వారా స్క్రాప్ మరియు ఇతర అనవసరమైన పదార్థాలను పారవేయడం తర్వాత స్థలం ఖాళీ చేయబడుతుంది/క్లీన్ చేయబడుతుంది, ఇది ప్రత్యేక ప్రచారం 3.0 కింద మొత్తం లక్ష్యం చేయబడిన ప్రాంతంలో 20%. దాదాపు 11 లక్షల చ.అ. ప్రాంతం ఇప్పటికే విముక్తి పొందింది. సమీక్ష కోసం గుర్తించబడిన 73,980 ఫైళ్లలో 35,648 ఫిజికల్ ఫైల్‌లు సమీక్షించబడ్డాయి మరియు 8,410 ఫిజికల్ ఫైల్‌లు తొలగించబడ్డాయి. మూసివేత కోసం గుర్తించిన 4,326 ఎలక్ట్రానిక్ ఫైల్‌లలో 3,949 ఫైల్‌లు మూసివేయబడ్డాయి. ఆదాయం రూ. స్పెషల్ క్యాంపెయిన్ 3.0 కింద స్క్రాప్ పారవేయడం ద్వారా ఇప్పటివరకు 94 లక్షలు వచ్చాయి.

ప్రచారంపై అవగాహనను పెంపొందించడానికి మంత్రిత్వ శాఖ మరియు దాని అనుబంధ సంస్థ యొక్క అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ఛీ (గతంలో Twitter అని పిలుస్తారు)లో ఇప్పటివరకు 460 కంటే ఎక్కువ ట్వీట్లు పోస్ట్ చేయబడ్డాయి. మంత్రిత్వ శాఖ నిర్దేశించిన లక్ష్యాలను ఈ కాలానికి చేరుస్తామన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

చెత్త రహిత భారతదేశం కోసం పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడానికి ఒక ప్రత్యేక చొరవగా, దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో సుమారు 150 సెల్ఫీ బూత్‌షేవ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి, ప్రత్యేక ప్రచారం 3.0 ప్రచారం కోసం ఒక సెల్ఫీ తీసుకోవడానికి మరియు సోషల్ మీడియాలో భాగస్వామ్యం చేయడానికి ప్రజలను ఆహ్వానిస్తున్నాయి.

భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (MHI) స్వచ్ఛతపై ప్రత్యేక ప్రచార 3.0ని మంత్రిత్వ శాఖలో మరియు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (CPSEలు) మరియు స్వయంప్రతిపత్త సంస్థలు (ABలు) పూర్తి ఉత్సాహంతో నిర్వహిస్తోంది. భారతదేశం అంతటా 520 కంటే ఎక్కువ సైట్‌లలో స్వచ్ఛతా డ్రైవ్ నిర్వహించబడుతోంది.

MHI కింద ఉన్న CPSE లుం/ AB తమ స్థాపనలో అంటే కార్పొరేట్ ఆఫీసులు, ప్రాంతీయ కార్యాలయాలు, తయారీ యూనిట్లు / ప్లాంట్లు, ప్రాజెక్ట్ సైట్‌లు మొదలైన వాటిలో పరిశుభ్రతలో చురుకుగా పాల్గొంటాయి.

MHI అదనపు కార్యదర్శి మరియు ఆర్థిక సలహాదారు శ్రీమతి ఆర్తీ భట్నాగర్ ఇటీవల హైదరాబాద్‌లోని BHEL యూనిట్‌ను సందర్శించారు. తన సందర్శన సమయంలో, ఆమె పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొంది, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్వహించడానికి తన నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఈ చొరవ ప్రత్యేక ప్రచారం 3.0తో సమలేఖనం చేయడమే కాకుండా సంస్థలోని ఇతరులకు బలమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఆమె పాల్గొనడం పారిశ్రామిక పరిస్థితులలో పరిశుభ్రత మరియు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ఇది నిజంగా స్ఫూర్తిదాయకమైన సంజ్ఞ, ఇది ఈవెంట్‌లో ఉన్న వారందరిపై శాశ్వత ప్రభావాన్ని చూపింది.

# పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి

## -ఎన్నికల ఖర్చులపై పటిష్ట నిఘా

## - రాజకీయ సమావేశాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి పొందాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి, అక్టోబర్ 20 (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ శరత్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు నడుచుకోవాలని కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు లౌడ్ స్పీకర్ల అనుమతి, సభలు, సమావేశాలు, ర్యాలీలకు, వాహనాలకు ముందస్తు అనుమతి పొందాలని, సువిధ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థి తన ఎన్నికల ఖర్చుల కోసం ప్రత్యేకంగా బ్యాంక్ అకౌంటును ఓపెన్ చేయాలని, నామినేషన్ సమయంలో రిటర్నింగ్ అధికారికి అట్టి వివరాలు అందజేయాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థి తన ఎన్నికల ఖర్చుకు సంబంధించి రిజిస్టర్ ను నిర్వహించాలన్నారు. విద్వేషాలను పెంచే విధంగా, వ్యక్తిగత విమర్శలు చేయరాదన్నారు. ఓటర్లను మద్యం, డబ్బు,విలువైన వస్తువులు, తదితర ప్రలోభాలకు గురిచేయరాదని తెలిపారు. అభ్యర్థి ప్రతిరోజు 10 వేల నగదుకు మించి చెల్లింపు చేయరాదని, చెక్కులు, ఆర్టిజిఎస్ ద్వారా, ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ మాత్రమే చేయాలని సూచించారు. దేవాలయాలు, మజీదులు, చర్చిల వద్ద ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. ఓటర్లను రవాణా చేయకూడదని, స్లొగన్స్ బ్యానర్లు, పోస్టర్లు అంటించడం లాంటివాటికి ప్రైవేట్ భవనాలు, భూములను వాడుకునే ముందు సంబంధిత యజమాని అనుమతి తీసుకోవాలని తెలిపారు. సమావేశాలు నిర్వహించుకునేటప్పుడు పోలీస్ శాఖ వారికి తెలియజేసినట్లయితే, ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉంటుందన్నారు. లౌడ్ స్పీకర్లకు ఉదయం ఆరు నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. పొలిటికల్ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, డి ఆర్ ఓ నగేష్,రిటర్నింగ్ అధికారులు, గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాలు కలలో కూడా కేసీఆర్‌ను అందుకోలేరు

## -మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడ్



మక్తల్ అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); విపక్షాలు కలలో కూడా కేసీఆర్ ను అందుకోలేరని మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. శుక్రవారం మక్తల్ నియోజకవర్గం “ఆత్మకూర్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమవేశం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంఎల్ఏ చిట్టెం రామ్మోహన్ రెడ్డి తో కలిసి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ ,మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సమావేశం లో ఆత్మకూర్ మండల ముఖ్య నాయకులు,అన్ని గ్రామాల పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ.. విపక్షాల వెర్రితనానికి వోట్లు పడతాయా. అని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో నీటి సిరులు..పక్కనే కర్ణాటకలో కన్నీటి వరదలు మక్తల్ కరెంట్ వెలుగులు.. కర్ణాటక లో కటిక చీకట్లు తెలంగాణ లో సంక్షేమం.. పక్కన కర్ణాటక లో సంక్షోభం,మక్తల్ నియోజకవర్గం మొత్తం బీఆర్ఎస్ వైపే నని చిట్టెం రామ్మోహన్ రెడ్డిభారీ మెజారిటీ ఖాయమన్నారు.

బీఆర్ఎస్ వ్యానిఫెస్టో తో ఫెస్టివల్ మూడ్ లో గ్రామాలు

అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతు సంక్షేమ పథకాల అమలులో.. దేశంలోనే అగ్రస్థానం తెలంగాణనూతన మ్యానిఫెస్టోతో.. ఇంకా ఎక్కువ సంక్షేమం ప్రజలంతా కెసిఆర్ నాయకత్వం లో.. బిఆర్ఎస్ వైపు ఉన్నారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సతీమణి సుచరిత,,మున్సిపల్ చైర్మన్ గాయత్రి యాదవ్,ఆత్మకూరు మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్,ఎంపిపి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు జానకి రామ్ గారు ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ గౌడ్, పెద్ద ఎత్తున సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పార్టీ ప్రజాప్రతినిధులు,వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు

# చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా బండి సంజయ్

న్యూ డిల్లీ అక్టోబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా బీజేపీ ఎంపి బండి సంజయ్ కుమార్‌ను బీజేపీ అధిష్టానం ఎంపిక చేసింది. చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్ ప్రచారం చేయనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, నడ్డా, అమిత్ షా సహా 40 మందితో స్టార్ క్యాంపెయినర్ జాబితాను బీజేపీ విడుదల చేసింది. జేపీ నడ్డా నివాసంలో బీజేపీ తెలంగాణ కోర్ గ్రూప్ నేతల సమావేశం ముగిసింది. సమావేశంలో తరుణ్ ఛుగ్, ప్రకాష్ జవదేకర్, కిషన్ రెడ్డి, డీకే అరుణ, డా. కే. లక్ష్మణ్, బండి సంజయ్, ఈటెల పాల్గొన్నారు. తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేశారు. నడ్డాతో భేటీకి ముందు జవదేకర్ నివాసంలో మధ్యాహ్నం నుంచి సుదీర్ఘ మంతనాలు జరిపారు. తెలంగాణ నుంచి కేవలం బండి సంజయ్‌ను మాత్రమే ఛత్తీస్ గఢ్ ఎన్నికల ప్రకాచారంలో బీజేపీ ఉపయోగించుకుంటోంది. నడ్డాతో గంట తర్వాత మరోసారి తెలంగాణ బీజేపీ కోర్ కమిటీ సమావేశం కానుంది.

# డేటింగ్ యాప్‌లో పరిచయమైన పది మందిని.. లక్షల్లో దోచుకున్న మహిళ

న్యూఢిల్లీ, అక్టోబర్ 20: డేటింగ్ యాప్ ద్వారా పరిచయమైన పది మంది వ్యక్తుల నుంచి ఒక మహిళ లక్షల్లో దోచుకుంది. ఒక వ్యక్తి ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు జరిపిన పోలీసులు చివరకు ఆమెను అరెస్ట్ చేశారు. ఆ మహిళకు చెందిన ఇద్దరు అనుచరులను కూడా అదుపులోకి తీసుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. 32 ఏళ్ల సురభి గుప్తా అలియాస్ పాయల్ అలియాస్ సాక్షి ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో నివసిస్తున్నది. డేటింగ్ యాప్ ‘బంబుల్’ ద్వారా పరిచయమైన వ్యక్తులను ఆమె దోచుకుంటున్నది.

అక్టోబర్ 1న ఈ యాప్ ద్వారా పరిచయమైన వ్యక్తికి సురభి ఫోన్ చేసింది. గురుగ్రామ్‌లోని ఒక బార్ సమీపంలో అతడ్ని కలిసింది. మద్యం కొనుగోలు చేసిన ఆ వ్యక్తి ఆమెను తన ఇంటికి తీసుకెళ్లాడు. అతడు తాగిన మద్యంలో మత్తు మందు కలిపింది. అపస్మారకంగా పడి ఉన్న అతడి నుంచి గోల్డ్ చైన్, ఐఫోన్, పది వేల నగదు, క్రెడిట్, డెబిట్ కార్డ్‌లు దోచుకుంది. డెబిట్, క్రెడిట్ కార్డుల నుంచి రూ. 1.78 లక్షలు విత్‌డ్రా చేసింది.

కాగా, అక్టోబర్ 3న మత్తు నుంచి బయటపడిన ఆ వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆ మహిళపై ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. చివరకు సురభిని ఆమె ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. ఆమె నుంచి ఒక బంగారు గొలుసు, 15 డెబిట్, క్రెడిట్ కార్డులు, రూ.1.60 లక్షల నగదు, రెండు ల్యాప్‌టాప్‌లు, మూడు మొబైల్ ఫోన్‌లు, ఒక వాచ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

మరోవైపు నిందితురాలైన సురభి గుప్తాను పోలీస్ కస్టడీలోకి తీసుకుని ఏడు రోజులపాటు ప్రశ్నించారు. డేటింగ్ యాప్ ద్వారా పరిచయమైన సుమారు పది మంది వ్యక్తుల నుంచి రూ.30 లక్షల మేర దోచుకున్నట్లు ఆమె ద్వారా తెలుసుకున్నారు. ఆ మహిళకు సహకరించిన విశాల్, సుశీల్‌ను అరెస్ట్ చేశారు.

ఢిల్లీ యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ అయిన నిందితురాలు ప్రస్తుతం లండన్ వర్సిటీలో ఎంబీఏ కోర్సు చేస్తున్నదని పోలీసులు తెలిపారు. పలు ఎంఎన్‌సీ కంపెనీల్లో పని చేసిన ఆమె అనంతరం ఒక ముఠాను ఏర్పాటు చేసిందని చెప్పారు. డేటింగ్ యాప్ ద్వారా పలువురితో పరిచయం పెంచుకుని వారిని దోచుకున్నదని వెల్లడించారు.

# ఎల్.బి.నగర్ బతుకమ్మ సంబరాల్లో సందడిచేసిన స్టార్ మా సీరియల్ నటులు...



ఎల్.బి.నగర్ అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్): దసరా, బతుకమ్మ పండుగ సంబరాల్లో తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్, స్టార్ మా, సీరియల్ నటులు... తమ అభిమాన ప్రేక్షకులతో కలిసి నగరంలోని వివిధ ప్రాతాలలో దుర్గా పూజా మండపాల వద్దకు సందడి చేశారు. స్టార్ మా యొక్క ప్రముఖ షోలు కృష్ణ కుందమురారి,మామగారు,వంటలక్క పాపేమా జీవన్ జ్యోతి నుండి కళాకారులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో తమ అభిమానులతో సంతోషంగా గడపటం తో పాటుగా చిరస్మరణీయ క్షణాలను సృష్టించారు. ప్రకాశవంతంగా వెలిగిపోతున్న దుర్గా పూజా మండపాల వద్ద బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ, డ్యాన్స్ చేస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ, బహుమతులను అందిస్తూ , సమిష్టి స్ఫూర్తిని చాటుతూ కళాకారులు తమ అభిమానులతో ఆనందోత్సాహాలతో గడిపారు. తమ వీక్షకులతో దృఢమైన బంధాన్ని పెంపొందించుకోవడానికి మరియు ప్రతి పండుగను సంతోషకరమైన అనుభూతిగా మార్చడానికి స్టార్ మా కట్టుబడి ఉంది. దసరా, బతుకమ్మ వేడుకల సందర్భంగా తమ కళాకారులను ప్రేక్షకులకు మరింత చేరువ చేసేందుకు ఛానెల్ చేస్తున్న ప్రయత్నం ఐక్యత మరియు వేడుకల యొక్క సంతోషకరమైన క్షణాలను ఆనందం గా గడిపారు.

# బిఆర్ఎస్‌కు మరో ఎమ్మెల్యే గుడ్ బై

## - రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన రేఖా నాయక్

ఆర్మూర్ అక్టోబర్ 20: ఖానాపూర్ ఎంఎల్ఎ రేఖా నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేఖానాయక్ తన భర్త శ్యామ్ నాయక్‌తో కలిసి ఆర్మూర్ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో హస్తం తీర్థం పుచ్చుకున్నారు..రేఖనాయక్ ను, శ్యామ్ నాయక్‌ను పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. వారికి రాహుల్ గాంధీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరపూర్వక స్వాగతం పలికారు.

కాగా, ఖానాపూర్ నియోజకవర్గంలో రేఖానాయక్‌కు ప్రజల నుంచి వ్యతిరేకత ఉండడంతో నుంచి జాన్సన్ నాయక్‌కు సీటు కేటాయించినట్టు సమాచారం. తనకు సీటు కేటాయించకపోవడంతో బిఆర్ఎస్‌పై రేఖా నాయక్ నిప్పులు చెరిగారు. జాన్సన్ నాయక్ అసలు ఎస్‌టినే కాదని మండిపడ్డారు. ఖానాపూర్‌లో తన సత్తా ఏమిటో చూపిస్తానని సిఎం కెసిఆర్ కు సవాల్ విసిరారు. ఎన్నికలకు మూడు నెలల సమయం ఉండడంతో అతి త్వరలో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానన్నారు. తాజాగా ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.



తెలంగాణ బతుకమ్మ పండుగ సందర్భంగా శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఎంజెపి సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు, డిప్యూటీ డైరెక్టర్ తిరుపతి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈవీఎం లు, వీవీ ప్యాట్స్ ఫస్ట్ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి - జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్




సంగారెడ్డి, అక్టోబర్ 20 (నేటినిజం ప్రతినిధి): ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, రిటర్నింగ్ అధికారులు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది సమక్షంలో పూర్తి ఆన్లైన్ విధానం ద్వారా బ్యాలెట్ యూనిట్,కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్ ల కేటాయింపు (రాండమైజేషన్ ప్రక్రియ ) పూర్తి అయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఆన్లైన్ ద్వారా కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్ల మొదటి రాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్, కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. 3,175 బ్యాలెట్ యూనిట్లు, 2,459 కంట్రోల్ యూనిట్లు, 2,465 వీవీ ప్యాట్స్ ను అసెంబ్లీ నియోజకవర్గం వారీగా కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్‌ఓ నగేష్, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారు లు, ఎన్నికల విభాగపు సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అప్పుడు అమెరికా చేసిన తప్పులే మీరూ చేయొద్దు.. ఇజ్రాయెల్‌కు జో బైడెన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 20:ఇజ్రాయెల్ సేనలకు, హమాస్ మిలిటెంట్లకు మధ్య పోరు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ఇజ్రాయెల్‌కు కీలక హెచ్చరిక చేశారు. హమాస్‌ను ఎదుర్కొనే విషయంలో ఆవేశం వద్దని, 9/11 దాడి అనంతరం అమెరికా చేసిన తప్పులనే ఇజ్రాయెల్ చేయవద్దని, ఆ తప్పుల నుంచి ఇజ్రాయెల్ గుణపాఠం నేర్చుకోవాలని బైడెన్ సూచించారు.

‘నేను ఇజ్రాయెల్‌లో పర్యటించిన సమయంలో 9/11 దుర్ఘటన వల్ల అమెరికా అనుభవించిన నరకాన్ని గుర్తుచేశాను.

అప్పుడు తీవ్ర ఆగ్రహానికి గురైన విషయాన్ని తెలియజేశాను. అప్పుడు మేం న్యాయం కోసం ఆవేశంగా వెళ్లి తప్పులు చేశామని, అందుకే ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ఆవేశంతో కళ్లు మూసుకుపోయి వ్యవహరించవద్దని, ఆలోచించి అడుగులు వేయాలని, ఇజ్రాయెల్ ప్రభుత్వానికి నేను సూచించా’ అని బైడెన్ పేర్కొన్నట్టు ఓ వార్తా సంస్థ వెల్లడించింది. 2001 సెప్టెంబర్ 11న అల్‌ఖైదా ఉగ్ర సంస్థ అమెరికాలోని ప్రభుత్వ, వాణిజ్య కేంద్రాలపై దాడులు చేసింది. ఆ దుర్ఘటనలో మూడు వేల మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడితోనే అమెరికా (జూం) ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడం మొదలు పెట్టింది. ఈ దాడులకు సూత్రధారి, అల్‌ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్‌ను ఉత్తర పాకిస్థాన్‌లో ఉన్నట్లు గుర్తించిన అమెరికా.. 2011లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి అంతం చేసింది.

# రజాక్‌ను పరామర్శించిన ఎంపీ వద్దిరాజు



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (నేటి నిజం ప్రతినిధి) : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొత్తగూడెం 14వ డివిజన్ కౌన్సిలర్ అఫ్జల్ ఉన్నీసా శుక్రవారం నివాసానికి వెళ్లి కంటి ఆపరేషన్ చేయించుకున్న ఆమె భర్త, బీఆర్ఎస్ ప్రముఖ నాయకుడు రజాక్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తలు సర్ధార్ పుటం పురుషోత్తం రావు, విష్ణుమూర్తి, మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, కౌన్సిలర్లు ధర్మరాజు, పరమేష్ యాదవ్, బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు భీమా శ్రీధర్, యూసుఫ్,రావి రాంబాబు, జానీ, యాకుబ్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాపట్ల మురళి తదితరులున్నారు.

# హెచ్ టి యు లో పోలంకి ఉషా రాణికు గౌరవ డాక్టరేట్



హైదరాబాద్ అక్టోబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );, చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగిన గ్రాడ్యుయేషన్ అవార్డ్స్ ఫంక్షన్ లో డా. కాకుమాను జ్యోతి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హెచ్ టి యు తెలంగాణ, మరియు హెయిల్ టాటా మని చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు చైర్ పర్సన్ ఆధ్వర్యంలో పోలంకి ఉషా రాణి హెయిల్ టాటా మనీ చారిటబుల్ ట్రస్ట్ యొక్క సభ్యులుగా మరియు లయన్స్ క్లబ్ సభ్యులుగా ఉంటూ సమాజానికి అందిస్తున్న అద్భుతమైన సేవలకు హోప్ థియోలాజికల్ యూనివరసిటీ తరపున సామజిక సేవా గౌరవ డాక్టరేట్ పట్టాను పొందారు.

ఈ కార్యక్రమంలో డా. రెవ.డి. ప్రేమ్ కుమార్ నేషనల్ డైరెక్టర్ హెచ్ టి యు మరియు డా. ఎ. డేవిడ్ పాల్ ఫౌండర్ హెచ్ టి యు ముఖ్య అతిథులు డా. బాబు మిరియం జి హెచ్ ఆర్ ఎ నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ తదితరులు హాజరైనారు.

# కుమ్ములాటల కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరు : మంత్రి మహేందర్‌రెడ్డి

కోస్గి, అక్టోబర్ 20 : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు పెద్ద బోగస్ అని సమాచార, భూగర్భ గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం పదవి కోసం ఎంతో మంది పోటీ పడుతున్నారని, అలాంటి కుమ్ములాటల పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కోస్గి పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

అనునిత్యం ప్రజల్లో తిరిగే పట్నం నరేందర్‌రెడ్డి లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా కావాలా..? ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి హైదరాబాద్‌కే పరిమితమయ్యే కాంగ్రెస్ నాయకులు కావాలా అనే విషయాన్ని ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. పట్నం నరేందర్‌రెడ్డిని ఆదరించి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి, ఎంపీపీ మధుకర్‌రావు, వైస్ ఎంపీపీ సాయిలు, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిడ్ మానేరు నిర్వాసితులతో లక్షలాది మంది రైతులకు లాభం చేకూరింది

## -బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 20:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు వ్యాఖ్యలు చేశారు.

మిడ్ మానేర్ ముంపు గ్రామాల ప్రజలు పైకి చూస్తే బాగా కనిపిస్తున్నారే తప్ప వారి కడుపులోని బాధ, కళ్ళల్లోని నీళ్లు మాత్రం కనిపించడం లేదని, వారి బాధలు వర్ణనాతీతమని, నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు ఆవేదన వ్యక్తం చేశారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలో చల్మెడ లక్ష్మీ నరసింహా రావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామంలోని మహాత్మా గాంధీ, సర్వాయి పాపన్న, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గ్రామస్తులు డప్పుచప్పులతో, మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా చల్మెడ స్వయంగా డప్పు వాయించుకుంటూ, అందరితో కలసి నడిచి కార్యకర్తల్లో జోష్ నింపారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సభలో గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుకే గుండెకాయ వంటి మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికి నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాకపోవడం చాలా బాధాకరమని అన్నారు. చీర్లవంచ గ్రామంలో ముఖ్యంగా మూడు సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మరొక్కసారి అధికారం ఇచ్చి, సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసి, వేములవాడ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే చీర్ల వంచతో పాటు మిగతా గ్రామాల ప్రజల సమస్యలను 6నెలల్లోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అట్లాగే రూ. 600 కోట్లతో పాత చీర్లవంచ గ్రామంలో అమెరికా దేశం సహకారంతో చేపల ప్రాసెసింగ్ యూనిట్ స్థాపనకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, దీంతో సుమారు 5వేల మందికి ఉపాధి లభిస్తుందని, నిర్వాసితుల ప్రధాన డిమాండ్ అయిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రితో పాటు అపెరల్ పార్కులో ఉద్యోగ నియామకాలలో మిడ్ మానేరు యువతి యువకులకు ప్రత్యేక కోట అమలు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వందకు వంద శాతం ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వమని, రాబోయే రోజుల్లో ముంపు గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకునే తమ ప్రభుత్వానికి ఉందని భరోసా కల్పించారు. అంతకుముందు ప్రచారంలో భాగంగా గ్రామానికి చేరుకున్న చల్మెడ సమీపంలోని అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ-బాబు, వైస్ ఎంపీపీ రవి చందర్ రావు, ఎంపీటీసీ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు వనపర్తి దేవరాజ్, సర్పంచులు రంగు సత్తెమ్మ-రాములు, రాసూరి రాజేశం నాయకులు స్వామి గౌడ్, శ్రీనివాస్, మహేష్, మహిళ నాయకురాలు కొమురవ్వ, విద్యార్థి విభాగం నాయకుడు జక్కుల నాగరాజుతో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# వేములవాడలో ఏడొద్దుల బతుకమ్మ సంబరాలు

## -ఆకట్టుకున్న మహిళల ఆటపాటలు, దాండియా నృత్యాలు

## -గంగమ్మ ఒడికి బతుకమ్మల సాగనంపు



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 20:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో గురువారం జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు ఉదయాన్నే రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళ బతుకమ్మలంటిని ఒక చోట ఉంచి, చుట్టూరా తిరుగుతూ బతుకమ్మ ఆటపాటలు ఆడారు. యువతుల దాండియా నృత్యాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఏడొద్దులకే వేములవాడలో బతుకమ్మ ప్రత్యేకత కావడంతో అత్తారింట్లో ఉన్న ఆడపడుచులు సొంత ఊరికి చేరుకొని, కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను చేత పట్టుకొని ఊరేగింపుగా వెళ్లి మూలవాగులో నిమజ్జనం చేసి సాగానంపారు. మూలవాగు వద్ద పట్టణ మహిళలంతా బతుకమ్మలతో ఒక చోట చేరడంతో పూలవనాన్ని తలపించింది. దీంతో వేములవాడలో జరిగిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. బతుకమ్మ వేడుకల కోసం మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు కమిషనర్ అన్వేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టౌన్ సీఐ కరుణాకర్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు అండగా నిలవండి : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, అక్టోబర్ 20: (నేటినిజం ప్రతినిధి): సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి వలసలు పెరుగుతున్నాయి. వారం రోజులుగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి(ఓతినితిబబివతీ ఏజీణటతిబష్త్ర ఖీవటటఎ) సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా సూర్యాపేట పట్టణం 28వ వార్డు కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వంద మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.

సీఎం కేసీఆర్ సహకారంతో సూర్యాపేట ను జిల్లాగా ఏర్పాటు చేయడంతోపాటు అన్నివిధాలుగా అభివృద్ధి చేశారన్నారు. పదేండ్ల కిందట సూర్యాపేటకు ఇప్పటి పరిస్థితులను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు. పట్టణాన్ని, గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు ప్రజలు అండగా నిలవాలని కోరారు.

# రాహుల్ గాంధీ రోడ్ షోలో కాంగ్రెస్ నాయకులు



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 20:(నేటినిజం ప్రతినిధి): మేడిపల్లి మండలంలో శుక్రవారం ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ రోడ్ షోలో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ వేములవాడ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ ఎగురుతుందని, నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా పని చేస్తుందని అన్నారు. వారి వెంట కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, ఫిరోజ్ పాషా, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

# కళ్లున్న కబోధి కాంగ్రెస్.. నోరుండి మాట్లాడలేని మరబొమ్మ రాహుల్

## -పచ్చటి తెలంగాణను చూసి రాహుల్ ఓర్వలేక విమర్శలు

## -బీజేపీని ఓడించే దమ్ములేక ఎంఐఎంపై నిందలు

## -రాహుల్ గాంధీకి ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్ కౌంటర్




కరీంనగర్, అక్టోబర్ 20:(నేటినిజం ప్రతినిధి) కళ్ళు ఉన్న కబోది కాంగ్రెస్ పార్టీ అని , నోరు ఉండి మాట్లాడలేని దద్దమ్మ రాహుల్ గాంధీ అని, నాడు అధికారంలో ఉండి బాబ్రీ మసీదును కూల్చుతుంటేనిస్సహాయ స్థితిలో ఉండి, మొన్న గుజరాత్లో మోడీ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ముస్లింలను ఊచకోత కోస్తుంటే కాంగ్రెస్ పార్టీ ప్రేక్షక పాత్ర వహించిందని, ఈరెండు సంఘటనలు జరినప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తలుచుకుంటే బాబ్రీ మసీదును కూలేదా.. గుజరాత్ మారణహోమం జరిగేదా.. వందలాది ముస్లింలు చనిపోయేవారా ఒకసారి గుండె మీద చేయి వేసుకొని ఆలోచించి మాట్లాడాలని ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్.. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని సూటిగా ప్రశ్నించారు. బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు శుక్రవారం ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలామ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు. మహారాష్ట్రలో బాబ్రీ మసీదును కూల్చిన శివసేనతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా, అమేథీలో రాహుల్ గాంధీని ఓడించింది ఎంఐఎం కాదని గుర్తేరుగలన్నారు. నేటికి బాబ్రీ నిర్మాణం జరగకపోగా హైదరాబాదులో సీఎం కేసీఆర్ ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీల సారధ్యంలో రెండు అందమైన మసీదులు నిర్మాణం జరిగాయని గుర్తు చేశారు. ఎంఐఎం పార్టీ సెక్యులర్ కాకుంటే నీ తాతమ్మ ఇందిరాగాంధీ నాడుదారు సలాంకు ఎందుకు వచ్చిందో ఎంఐఎం పార్టీ మద్దతు ఎందుకు తీసుకుందో ఆలోచన చేసుకోవాలని సూచించారు . బిజెపి, ఆర్ఎస్ఎస్ సంఘపరివార్ తో రాహుల్ గాంధీకి కొట్లాడే దమ్ము లేక ఎంఐఎం పై నిందలు వేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ బలహీనతల వల్లే బిజెపి దేశంలో రాజ్యమేలుతోందని దేశంలో జరిగే ప్రతి మత హింసకు కారణం కాంగ్రెస్ పార్టీ అని, గడచిన 70 ఏండ్లలో దేశంలో వివిధ మత ఘర్షణలతో వేలాది ముస్లింల ప్రాణ, ఆస్తి నష్టం జరగడానికి కాంగ్రెస్ కారణమన్నారు. దేశంలో బిజెపి చేస్తున్న అరాచకాలను పార్లమెంట్ వేదికగా ప్రశ్నిస్తూ, దళిత, అణగారిన, పీడిత, తాడిత, బలహీన వర్గాలకు మద్దతుగా బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసి గొంతేత్తుతూ, బిజెపి అరాచకాలను ఎండగడుతున్న ఏకైక వ్యక్తి అసదుద్దీన్ ఓవైసీ అని పేర్కొన్నారు. రాజస్థాన్ లో ఇద్దరు ముస్లింల హత్య జరిగినప్పుడు, ముంబైలో కదులుతున్న రైల్లో కాల్పులు జరిగిన సంఘటనలో రాహుల్ గాంధీ ఎందుకు స్పందించలేదని, ఇప్పుడు ముస్లింల పట్ల సవతి తల్లి ప్రేమను ఎందుకు ఓలకబోస్తున్నారని విమర్శించారు. 70ఏండ్లలో కాంగ్రెస్ చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం చెల్లించిందని, తనపై పడిన నిందలను తొలగించుకోవడానికి ఎంఐఎం పార్టీపై నిందలు వేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, కొందరు ముస్లిం యువకులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టిన నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనన్నారు. దేశవ్యాప్తంగా ఎంఐఎం పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక, ఎంఐఎం పార్టీ విస్తరిస్తుందనే కుటిల బుద్ధితో రాహుల్ అసత్య ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీని తెలంగాణలో గెలవకుండా నిలువరించామని, 2023 లోను బిజెపిని అసెంబ్లీ ఎన్నికలలో గెలవకుండా మట్టి కురిపించే సత్తా కేవలం ఎంఐఎం పార్టీకే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు లేక ఆర్ఎస్ఎస్, బిజెపి నుండి వచ్చిన నాయకులను చేర్చుకుంటూ, వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి పోటీకి నిలుపుతుందని, వలసవాదుల పార్టీగా కాంగ్రెస్ మారిందని, దమ్ము లేక ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి ఎర్ర తివాచీ పరుస్తున్నారని మండిపడ్డారు. ఎంఐఎంను, అసదుద్దీన్ ఒవైసీని విమర్శించే అర్హత రాహుల్ గాంధీకి ఏమాత్రం లేదన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కొందరు కాంగ్రెస్ నేతలు, బిజెపి ఎంపీ అభ్యర్థులతో చేతులు కలిపి వారికి మద్దతునిచ్చి, తెలంగాణలో నాలుగు ఎంపి సీట్లు గెలవడానికి ప్రత్యక్ష కారణం అయ్యారని ఆరోపించారు. ఈ అంశాలపై రాహుల్ గాంధీ దృష్టి సారిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. తెలంగాణలో బిజెపి బి టీంలా కాంగ్రెస్ పార్టీ మారిందన్నారు. 200 సంవత్సరాలు చరిత్ర కలిగిన కాంగ్రెస్ కు, ఎంఐఎం పార్టీని చూస్తే ఎందుకు భయమేస్తుందని ప్రశ్నించారు. మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి మాట్లాడుతూ కాంగ్రెస్ పాదయాత్ర చేయలేదని అధికారం కోసం మోకాళ్ల యాత్ర చేసిందన్నారు. ఒక కౌన్సిలర్ ర్యాలీ తీసినంత రాహుల్ గాంధీ ర్యాలీ కనిపించలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ, ఖమరుద్దీన్, ఖాజా, ఆతిఫ్ ఆతిన, కార్పొరేటర్లు షర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్ దబీర్, వివిధ డివిజన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, క్రియాశీలక నాయకులు పాల్గొన్నారు.

# చందుర్తి మండలంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తా

## -అమాయకులపై కేసులు పెట్టె నాయకులను నమ్మద్దు

## -బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 20:(నేటినిజం ప్రతినిధి): అమాయక ప్రజలపై అక్రమంగా కేసులు పెట్టే నాయకుడు కావాలో, ప్రజల కష్టాల్లో పాలువంచుకునే తనలాంటి నాయకుడు కావాలో ప్రజలు నిర్ణయించుకునే సమయం ఆసన్నమైందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి లక్ష్మీ నరసింహా రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కారు ఓటుపై ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. తదనంతరం పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అధ్యక్షతన ఏర్పాట్లు చేసిన మండల స్థాయి ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ నక్సలైట్ల కాలంలో అక్రమంగా కేసులు పెట్టించి, అమాయక ప్రజల జీవితాలలో చీకట్లు నింపిన నాయకులు ప్రజా సేవ చేస్తానంటూ ముందుకు వస్తున్నారని అలాంటి వారికి ఓటు వేసి బలి అవుతారో, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి బ్రతుకుతారో ఆలోచించండి అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంతోనే, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని, కొత్తగా ప్రకటించిన మేనిఫెస్టోలో ఎన్నో పథకాలు ఉన్నాయని, వాటన్నింటినీ అమలు చేసి చూపిస్తామని అన్నారు. చందుర్తి మండలంలో 9ఏండ్లలో రూ. 258 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మండలంలో 9వేల4వందల మందికి రైతు బంధు, 6974మందికి ఆసరా పెన్షన్లు, సుమారు వెయ్యి మందికి రైతు భీమా, 1938 మందికి కేసీఆర్ కిట్ ఇలా మొత్తం మండలంలో 20490 మంది వివిధ పథకాల్లో లబ్ది పొందారని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల కొరకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని, మళ్ళీ కారు గుర్తు గెలిస్తేనే కార్యకర్తలకు గౌరవం ఉంటుందని, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి, సంక్షేమ ఫలాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే వచ్చే మూడేళ్ళలో చందుర్తి మండలంలో ఉన్న అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ 2001 కంటే ముందు తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉండెనో, ఇప్పుడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో పరిస్థితులు ఎలా ఉండేనో అర్థం చేసుకోవాలని, 2010లోనే చందుర్తి-మోతుకురావు రోడ్డు నిర్మాణం కొరకు ఉద్యమం చేసిన పార్టీ బిఆర్ఎస్ అని, ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ వస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, రాబోయే ఎన్నికల కొరకు ప్రచారంలో భాగంగా ఒక్క కార్యకర్త 100ఇండ్లకు వెళ్లి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించి, వేములవాడ నియోజకవర్గంలో చల్మెడ లక్ష్మీ నరసింహా రావు గెలుపు కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత చీఫ్ ఇంజనీర్ గోవిందరావు, ఎంపీపీ బైరగొని లావణ్య-రమేష్, వైస్ ఎంపీపీ అబ్రహం, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, ప్యాక్స్ చైర్మన్లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, సీనియర్ నాయకులు మరాఠీ మల్లిక్, దప్పుల అశోక్, కో-అప్షన్ సభ్యుడు కమలాకర్ లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

×అభ్యర్థికి అదిరిపోయే స్వాగతం×

ఎన్నికల ప్రచారంలో భాగంగా చందుర్తి మండల కేంద్రానికి చేరుకున్న చల్మెడకు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, పార్టీ శ్రేణులు అదిరిపోయే స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్ల మధ్య, టపాసుల మోతల మధ్య, ఒగ్గు డోలు కళాకారుల ఆటపాటల మధ్య, అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. స్థానికులు కురిపించిన పూల వర్షంతో అభ్యర్థితో పాటు ఇతర అతిథులందరూ పులకరించిపోయారు.

# గౌరీమాత దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

## -బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 20:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో శుక్రవారం జరుగుతున్న సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహించే గౌరీమాత ప్రతిష్టాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణలతో పాటు మున్సిపల్ పాలక వర్గ సభ్యులతో కలసి ముందుగా అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ శ్రీ గౌరీమాత అమ్మవారి ఆశీస్సులతో వేములవాడ పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. రాష్ట్రమంతా తొమ్మిది రోజుల్లో జరుపుకునే బతుకమ్మ పండుగను ఆడబిడ్డల ప్రేమ ఆప్యాయతలకు చిహ్నంగా వేములవాడ ప్రజలు మాత్రం ఏడు రోజుల్లోనే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుండటం గొప్ప విషయమని అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, కొండ కనకయ్య, గూడూరి మధు, కందుల క్రాంతి, వెంగల శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.